




keratam.in www.digital.keratam.in

# కెరటం

డిజిటల్ విప్లవం

శుక్రవారం,16 డిసెంబర్ 2022 పేజీలు : 08


## నిస్వార్థ సేవకు దక్కిన

# పురస్కారం

**డా. కూరపాటికి ఉత్తమ సేవా పతకం బహూకరించిన రాష్ట్ర గవర్నర్**

హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్

జాతీయ స్థాయిలో అత్యంత ప్రతిష్టాత్మకమైన కేతన్ దేశాయ్ యంగ్ లీడర్ అవార్డుతో పాటు మరెన్నో ప్రతిష్టాత్మకమైన అవార్డులను దక్కించుకున్న ప్రముఖ పిల్లల వైద్యనిపుణులు డా. కూరపాటి ప్రదీప్ కుమార్‌కు మరో పురస్కారం దక్కింది. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వార్షిక సమావేశంలో డాక్టర్ కూరపాటి సేవా కార్యక్రమాలకు గాను గురువారం తెలంగాణ రాష్ట్ర గవర్నర్ సౌందర రాజన్ చేతుల మీదుగా సేవా పురస్కారం అందుకున్నారు. ఖమ్మం జిల్లాలో కూరపాటి పిల్లల వైద్యశాలలో నాణ్యమైన వైద్య సేవలతో పాటు సుమారు 300 మంది తలసేమియా చిన్నారులకు చేస్తున్న అత్యంత విలువైన సేవలకు...లాభాపేక్ష లేకుండా నిర్వహిస్తున్న విజయశ్రీ బ్లడ్ బ్యాంక్ నిర్వాహణకు గాను డాక్టర్ కూరపాటికి అవార్డు దక్కడం పట్ల జిల్లాలోని రాజకీయ, సామాజిక, వైద్య రంగానికి చెందిన ప్రముఖులు, డాక్టర్ ప్రదీప్ కుమార్ కు శుభాకాంక్షలు తెలియజేశారు. తన సేవా కార్యక్రమాలతో ముందువరుసలో ఉన్న డా.ప్రదీప్‌కు ఇప్పటికే పలు అవార్డులు రాగా భవిష్యత్తులో మరిన్ని అవార్డులు దక్కించుకోవాలని అకాంక్షించారు.

## ఖమ్మంలో కదంతొక్కిన

# ఆశావర్కర్లు


వివరాలు లోపలి పేజీలో












# దేశరాజకీయాల్లో బీఆర్ఎస్‌దే భవిష్యత్తు



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్ ప్రతినిధి**

సీఎం కేసీఆర్ నిర్ణయంతో స్థాపించిన భారత్ రాష్ట్ర సమితి దేశ రాజకీయాల్లో విజయం సాధిస్తుందనీ, బీఆర్ఎస్‌దే భవిష్యత్తు అని ఎమ్మెల్సీ తాత మధుసూదన్ అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పై పెద్ద ఎత్తున దేశవ్యాప్తంగా స్పందన వస్తోందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు యావత్ దేశ ప్రజలకు అందించేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ మహత్తరమైన నిర్ణయంతో భారత్ రాష్ట్ర సమితి స్థాపించడం పట్ల సాధారణమైన ప్రజలు సైతం గర్వంగా ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో కూడా ముఖ్యమంత్రి కేసీఆర్‌పై ఇదే నమ్మకం తెలంగాణ ప్రజలకు కలిగిందని, మళ్లీ అదే నమ్మకంతో భారత్ రాష్ట్ర సమితి ఏర్పాటుతో రానున్న రోజుల్లో దేశవ్యాప్తవంగా పెనుమార్పులు చోటు చేసుకోబోతున్నాయని అన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు యావత్ దేశ ప్రజలు కోరుకుంటూ వారి బలమైన ఆకాంక్షను వ్యక్తపరుస్తున్నారు. ఇన్నేళ్ల భారత దేశ పరిపాలనలో తీరని నీళ్ల గోసకి కేసీఆరే పరిష్కామార్గం కాబోతున్నారు. స్వతంత్ర భరతవాణిలో పేదింటి పిల్లల ఉన్నత చదువుకు ప్రభుత్వం అందించిన సహాయ సహకారాలు నామమాత్రంగానే మిగిలాయని తెలంగాణలో మాదిరిగా రెసిడెన్షీ పాఠశాలలు యావత్ దేశంలో అందుబాటులోకి వస్తే ఎలా ఉంటుందో భవిష్యత్తు కోరుకుంటుంది. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి మదిలో నుండి పుట్టిన ప్రతి సంక్షేమ పథకం దేశ ప్రజలకు చేరాలని భారత వాణి ఆకాంక్షిస్తున్న ఆకాంక్ష భారత్ రాష్ట్ర సమితి ఏర్పాటుతో వస్తున్న స్పందన దేశ సార్వభౌమత్వాన్ని దేశాన్ని విచ్ఛిన్నం చేస్తున్న వ్యక్తులను కలవర పరుస్తుందన్నారు. యావత్ దేశ ప్రజలు బీఆర్ఎస్ పార్టీని ఆదరిస్తే నిజమైన రామరాజ్యం వస్తుంది. పేరుకే రామరాజ్యం అనే మాటలతో కొందరు నాయకులు కొన్ని పార్టీలు మన దేశ ప్రజలను మోసం చేస్తూ వచ్చారు. వారి బూటకపు మాటలు విని దేశ విచ్ఛిన్నంలో శత్రువులు ఎవరో తెలియని పోరాటాన్ని కొనసాగించాము.

ప్రశాంతత మతసామరస్యం అభివృద్ధికి మూల స్తంభంగా తెలంగాణ రాష్ట్రం వ్యాప్తంగా కెసిఆర్ గారు ఒక రోల్ మోడల్ గా అందించిన ప్రతి సంక్షేమ పాలన మాత్రమే రామరాజ్యాన్ని తలపిస్తుంది. తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ అందించిన సంక్షేమ పథకాలు యావత్ దేశ ప్రజలకు చేర వేసేందుకు బీఆర్ఎస్ పార్టీని రూపమొందించారని అన్నారు. ప్రతి భారతీయుడు కంకణ బద్ధుడై ఆదరించి నిజమైన రామరాజ్యం స్థాపించుకునేందుకు దేశంలోని అన్ని మతాలు ముక్తకంఠంగా కోరుకుంటూ సంఘ విద్రోహశక్తులకు జాతీయస్థాయిలో భూస్థాపితం చేయడం చూడబోతామన్నారు. జాతీయస్థాయిలో రానున్న రోజుల్లో కేసీఆర్ ప్రతి ఆలోచన రూపం దాల్చుకుంటాయని ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రజల కోసం కేసీఆర్ చేసిన ప్రతి ఆలోచన విజయం సాధించగలిగిందని, ఈ సందర్భంగా ముఖ్యమంత్రిని మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన ఎం ఎల్ సి, రైతు బంధు సమితి చైర్మన్ పల్లా రాజేశ్వర రెడ్డి, ఎంఎల్‌సి ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు తాతా మధుసూధన్, సత్తుపల్లి శాసన సభ్యులు సండ్ర వెంకట వీరయ్య, విప్, ఎమ్మెల్యే పినపాక, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు రెగా కాంతా రావు తమ అభినందనలు తెలిపారు.

# ఎంపీ వద్దిరాజు ఆధ్వర్యంలో కేంద్ర మంత్రికి వినతిపత్రం అందజేత

**న్యూ ఢిల్లీ, కెరటం న్యూస్ ప్రతినిధి**

న్యాయవాదుల రక్షణ చట్టం బిల్లును పార్లమెంటులో తక్షణమే ప్రవేశ పెట్టాలని ఖమ్మం జిల్లా బార్ అసోసియేషన్ న్యాయవాదులు తాళ్లూరి దిలీప్, కొండపల్లి శ్రీనివాస్ కేంద్ర న్యాయశాఖ మంత్రి కిరణ్ రిజుజును కోరారు. ఈ మేరకు వారు రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర నేతృత్వంలో గురువారం ఢిల్లీలో కేంద్ర మంత్రిని ఆయన నివాసంలో కలిశారు. న్యాయవాదులపై జరుగుతున్న దాడులు, రక్షణ చట్టం ఆవశ్యకత గురించి న్యాయవాదులతో కలిసి ఎంపీ రవిచంద్ర కూడా కేంద్ర మంత్రికి వివరించారు. దీనిపై స్పందించిన కిరణ్ రిజుజు విషయాన్ని పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. న్యాయవాద రక్షణ చట్టం బిల్లుపై రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర తీసుకున్న చొరవ పట్ల న్యాయవాదులు దిలీప్, శ్రీనివాస్ హర్షం వ్యక్తం చేశారు. ఆయనకు.. కేంద్ర మంత్రి రిజుజు కు కృతజ్ఞతలు తెలిపారు.



ఎంపీ వద్దిరాజు ఆధ్వర్యంలో ఢిల్లీలో కేంద్ర మంత్రికి వినతిపత్రం సమర్పిస్తున్న ఖమ్మం న్యాయవాదులు

# అభివృద్ధి పనులకు మేయర్ శంకుస్థాపన



**ఖమ్మం కార్పొరేషన్, కెరటం న్యూస్**

ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో గల 18వ డివిజన్ శ్రీ రామకృష్ణ నగర్ రోడ్ నెంబర్ 8లో మున్సిపల్ సాధారణ నిధులు రూ.9 లక్షల వ్యయంతో సిసి డ్రైన్ నిర్మాణ పనులకు ఖమ్మం నగర మేయర్ పూనుకోలు నీరజ కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారం భించారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు చైర్మన్ బచ్చు విజయ కుమార్, ఉపమేయర్ ఫాతిమా జోహార ముక్తార్, స్థానిక కార్పొరేటర్ లక్ష్మి మనోహర్ రావు, 24వ డివిజన్ కార్పొరేటర్ కమ్మర్తపు మురళి, డైరెక్టర్ పూనుకొల్లు రాంబ్రహ్మం, మంత్రి వ్యక్తిగత సహాయకులు చిరుమామిళ్ల రవి కిరణ్, డివిజన్ అధ్యక్షుడు బండారు శ్రీనివాస్, జగన్మోహనరావు జబ్బార్ బేగం, సుధాకర్. పాల్గొన్నారు.

**ఖమ్మం లో మిలాన్ హార్డ్వేర్, ప్లైవుడ్ గ్లాసెస్ ప్రారంభించిన ఖమ్మం నగర మేయర్**

ఖమ్మం నగరంలోని 22వ డివిజన్ ముస్తఫా నగర్ భద్రాద్రి బ్యాంక్ ఎదురుగా ప్రొప్రైటర్ బగ్గరం దేవాసి నూతనంగా ఏర్పాటు చేసిన మిలాన్ హార్డ్వేర్ ప్లైవుడ్, గ్లాసెస్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ,టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఖమ్మం సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్ హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ముఖ్య అతిథులందరికీ శాలువా కప్పి పుష్పగుచాల అందజేసి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పల్లా రోసిలిన, మాజీ కార్పొరేటర్ గాజుల వసంత, మంత్రి పీఏ చిరుమామిళ్ల రవి కిరణ్, సుడా డైరెక్టర్ వీరు నాయక్, సీనియర్ నాయకులు రాంబ్రహ్మం, సైదా రావు, గాజుల పరమేష్, మిలన్ హార్డ్వేర్ ప్లైవుడ్ గ్లాసెస్ బంధు మిత్రులు చైన్ సింగ్ గోపాల్ సింగ్, సురేందర్ సింగ్, దేవి సింగ్, జిత్తు సింగ్ పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు పువ్వాడ ఆర్థికసాయం



**ఖమ్మం స్పోర్ట్స్, కెరటం న్యూస్**

ఖమ్మం నియోజకవర్గం రఘునాథపాలెం మండలం ఈర్లపూడి ఉపసర్పంచ్ నర్సింహ రావు అమ్మమ్మ చిట్టెం తిరుపతమ్మ ఇటీవల మృతి చెందిన నేపథ్యంలో వారి దశ దిన కార్యక్రమానికి హాజరై కుటుంబాన్ని పరామర్శించి 5 వేల రూపాయల ఆర్థిక సహాయం నగదును మంత్రి పువ్వాడ పీఏ రవికిరణ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వీరు నాయక్,ఎంపీటీసీ జానా, నాయకులు మండదపు నర్సింహా రావు, వెంకటేశ్వర్లు, మదూరి సైదారావు, ఉస్మాన్, రవిప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములకు అన్నదానం



**ఖమ్మం కార్పొరేషన్, కెరటం న్యూస్**

చింతకాని మండలం పరిధిలో వందనం గ్రామంలో నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. బుధవారం స్వాముల ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్న నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ 600 మంది భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...భక్తులు అందరికీ అయ్యప్ప ఆయురారోగ్యాలు ప్రసాదించాలని భగవంతుణ్ణి కోరినట్టు తెలిపారు.





# ఖమ్మంలో కదం తొక్కిన ఆశాకార్యకర్తలు

**ఖమ్మంబ్యూరో, కెరటం న్యూస్**

ఆశా వర్కర్ల కు పనులకు అదనపు డబ్బులు చెల్లించాలని మరియు కనీస వేతనం 26,000 అమలు చేయాలని, చట్టబద్ధ సౌకర్యాలు కల్పించాలని కోరుతూ తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆశా వర్కర్లు ఆందోళన చేపట్టారు. ధర్నా చౌక్ లో ధర్నా నిర్వహించి అనంతరం ప్రదర్శనగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం ముందు ఆందోళనకు దిగారు. తమ సమస్యలు పరిష్కరించాలని ఆశ వర్కర్లు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సిఐటియు ఖమ్మం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు తుమ్మ విష్ణువర్ధన్ కళ్యాణ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా డిసెంబర్ 6వ తేదీ నుండి ఇంటింటికి తిరిగి లెప్రసీ సర్వే చేయాలని ఆశాలకు రాష్ట్ర ప్రభుత్వం చెబుతున్నది. ఆశా వర్కర్తో పాటు ఒక వాలంటీర్ మగ వ్యక్తిని పెట్టుకోవాలని చెప్తున్నారు. సర్వేకు డబ్బులెంత ఇస్తారని ఆశాలు అడిగితే అధికారులు డబ్బులేమీ లేవని, మీరు ఉచితంగా సర్వే చేయాలని అంటున్నారు. కష్టం చేయించుకున్న తర్వాత దానికి తగిన పారితోషికాన్ని చెల్లించక పోతే మేము ఎలా బతకాలని రాష్ట్ర వ్యాప్తంగా ఆశాలు ఆందోళన చెందుతున్నారని వారు పేర్కొన్నారు. దీంతో పాటు 2023 జనవరి 18 నుండి మళ్ళీ రాష్ట్రంలో కంటి వెలుగు ఉంటుందని ఈ పనికి ఆశాలు సిద్ధం కావాలని చెప్తున్నారు. కానీ ఇచ్చే డబ్బుల గురించి ఏమీ చెప్పటం లేదు. ఈ మధ్య కాలంలో వయో వృద్ధులకు ఎలా సేవలందించాలనే అంశాలపైన ఆశాలకు ట్రైనింగ్ ఇచ్చారు. కానీ టిఏ, డిఏ లు ఇవ్వలేదు. అనేక ఎగ్జామ్స్




జరుగుతున్న సందర్భంగా ఆశాలకు ఆయా సెంటర్ల దగ్గర రోజంతా డ్యూటీలు వేస్తున్నారు. కానీ అదనంగా పారితోషికాలు చెల్లించడం లేదు. ఈ విధంగా ఈ కాలంలో ప్రభుత్వం ఆఈ విధంగా ఈ కాలంలో ప్రభుత్వం ఆశాలతో అనేక పనులు చేయించుకుంటుంది కానీ అదనపు డబ్బులు ప్రభుత్వం చెల్లించడం లేదు. దీనివల్ల ఆశా వర్కర్లు తీవ్రంగా నష్టపోతున్నారు. అదనపు పనులకు అదనపు పారితోషికాలు చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. అన్సైంటిఫిక్ ఆశాలకు ప్రమాదకరమైన స్పూటమి తెమడ డబ్బాలు మోపించే విధానాన్నిరాష్ట్ర ప్రభుత్వం తక్షణమే రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. అనేక సంవత్సరాల నుండి ఫిక్సిడ్ వేతనం ఆంధ్రప్రదేశ్లో ఇస్తున్నట్లు తెలంగాణా రూ. 10,000/- లు చెల్లించాలని ఆశాలు కోరుతున్నారు. అయినా ప్రభుత్వం నేటికీ ఈ సమస్యను పరిష్కారం చేయలేదు. రాష్ట్రంలో ఆశాలు ప్రతి రోజు ఉదయం నుండి సాయంత్రం వరకు పని చేస్తున్నారు.

గత కొంతకాలం నుండి ఆశాలకు ప్రభుత్వం అనేక పనులు అప్పజెబుతున్నది. కష్టమైనా భరించి ఆశాలు పని చేస్తున్నారు. ఇంత పని చేస్తున్నప్పటికీ ప్రభుత్వం ఇంకా ఫిక్సిడ్ వేతనం నిర్ణయం ఎందుకు చేయటం లేదని ఆశాలు అసంతృప్తికి గురవుతున్నారని వారు తెలిపారు.నిత్యావసర వస్తువుల ధరలుఆకాశాన్నంటుతున్నాయి. పెరిగిన ధరలకనుగుణంగా ఆశాలకు కనీస వేతనం 26000 ఈ లోపు ఫిక్సిడ్ వేతనం చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం స్థానిక సమస్యలపై డిఎంహెచ్వో డాక్టర్ మాలతీ గారితో చర్చలు జరపడం జరిగింది. పి హెచ్ సి లో ఉండే సౌకర్యాలు ప్రధాన ఆసుపత్రులలో కేటాయించాల్సిన వసతుల గురించి మరియు పెండింగ్ బిల్స్ గురించి చర్చించడం జరిగింది. వారం రోజుల సమస్యలు పరిష్కారం చేస్తారని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పి.రమ్య ,శీలం నరసింహారావు, సహయ కార్యదర్శి పి.మోహన్ రావు, జిల్లా ఉపేందర్, యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జె.మంగమ్మ, బి.అమల, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రమణ జిల్లా నాయకులు రాధా, రాణి, జ్యోతి,సునీత, సరోజినీ, కమల, సమాధానం, సిఐటియు మండల కన్వీనర్ లు వెంకన్న, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలకు వేదికగా సోషల్ మీడియా




**ఖమ్మంబ్యూరో, కెరటం న్యూస్**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకుని వెళ్లేందుకు రాజకీయ పార్టీలకు ప్రజల మధ్య ప్రధాన ప్లాట్ ఫారంగా సోషల్ మీడియా వుందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అన్నారు. గురువారం సుందరయ్య భవనంలో జరిగిన జిల్లా స్థాయి సోషల్ మీడియా ముఖ్య కార్యకర్తల సమావేశం నవీన్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలు వెలికి తీయడానికి, అధికారులు ముందు వుంచడానికి సోషల్ మీడియా ఆయుధంగా వుందని పేర్కొన్నారు. ప్రజా సమస్యలు పరిష్కారం కోసం ప్రభుత్వాలపై ఒత్తిడి తేవడానికి సోషల్ మీడియా ద్వారా అవకాశం ఉందని తెలిపారు అదే సందర్భంలో ప్రజలను చైతన్యవంతం చేయడానికి కూడా సోషల్ మీడియా ఉపయోగం వుందని పేర్కొన్నారు. 29న ఖమ్మం నగరంలో జరగబోయే కేరళ ముఖ్యమంత్రి విజయన్ బహిరంగ సభను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకుని వెళ్లేందుకు సోషల్ మీడియా కార్యకర్తలు సిద్దంగా వుండాలని కోరారు. బహిరంగ సభ సందర్భంగా జరిగే ప్రజా ర్యాలీను, బహిరంగ సభను లైవ్ ద్వారా రాష్ట్ర ప్రజలకు సోషల్ మీడియా ద్వారా అవకాశం కల్పించాలని కోరారు. బహిరంగ సభ ద్వారా నాయకులు ప్రసంగాలను జనంలోకి తీసుకుని వెళ్లేందుకు సోషల్ మీడియా వేదికగా చేసుకోవాలి అని కోరారు. ఈ సమావేశంలో నాయకులు పిట్టల రవి, వై విక్రమ్, బి వీరభద్రం, పి ఝాన్సీ, బి రమేష్, ప్రకాష్ పాల్గొన్నారు.

### ఓటు బ్యాంకు రాజకీయాలకోసమే

## ఎస్సీ వర్గీకరణ..

**ఖమ్మం, కెరటం న్యూస్**



మాల మహానాడు మండల మహాసభ వచ్చే ఆదివారం ది 18-12-2022 న తిరుమ లాయపాలెం లో జరుగుతుందని గురువారం హసానబాడ్ గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశములో. ప్రభాకర్ అధ్యక్షతన జరుగగా ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాలమహానాడు రాష్ట్రా నాయకులు గుంతేటి వీరభద్రం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ స్వార్ధ రాజకీయాలకోసమే ఎస్సీ వర్గీకరణ అంశాన్ని తెరమీదకు తెస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మహానాడు జిల్లా ప్రధా నకార్యదర్శి మెట్టు వెంకటేశ్వర్లు, జిల్లా ప్రచార కార్యదర్శి పెరములపల్లి బాలస్వామి.కామల కనకరత్నం,మండల అధ్యక్షులు పప్పుల ప్రసాద్. పప్పుల తిరపయ్య, నల్లపు రమేష్ గుంతేటి ప్రభాకర్ ,రాము,పల్లి ఉపేందర్,సందీప్, సురేష్, పప్పుల నాగేశ్వరరావు, సుధాకర్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఆదివారం జరిగే మహాసభకు ముఖ్య అతిదులుగా నాయకులు పాల్గొంటారు.

# ముక్కోటి కి ఎమ్మెల్యే కు ఆహ్వానం



**భద్రాచలం కెరటం న్యూస్**

శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ముక్కోటి ఏకాదశి మహోత్సవానికి భద్రాచల గౌరవ శాసనసభ్యులు పొదెం వీరయ్య కి ఆహ్వానం తెలిపిన ఆలయ ఇఓ శివాజీ భద్రాచల గౌరవ శాసనసభ్యులు పొదెం వీరయ్య ని వారి స్వగృహానికి వెళ్లి ఆహ్వాన పత్రికను ఎమ్మెల్యే కి అందజేసి. జనవరి 2వ తారీఖు జరగబోవు శ్రీసీతారామచంద్రస్వామి వారి ముక్కోటి ఏకాదశి మహోత్సవానికి ఆహ్వానం తెలిపిన ఆలయ ఈవో శివాజీ మరియు వారి సిబ్బంది.

# ఘనంగా పొట్టి శ్రీరాములు వర్ధంతి

## జిల్లా ఆర్యవైశ్య మహాసభ, జిల్లా యువజన సంఘం, పట్టణ యువజన సంఘం వారి సంయుక్త ఆధ్వర్యంలో

**భద్రాచలం కెరటం న్యూస్**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్యవైశ్య మహాసభ, జిల్లా యువజన సంఘం పట్టణ యువజన సంఘం వారి సంయుక్త ఆధ్వర్యంలో భద్రాచలం పట్టణంలో అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు 70వ వర్ధంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగినది. ఈ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు చారుగుళ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర సాధన కొరకు ఆమరణ నిరాహారదీక్ష చేసి, ప్రాణాలర్పించి, అమరజీవియైన మహాపురుషుడు భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు కారణభూతుడై, మహాత్మా గాంధీ బోధించిన సత్యము, అహింస, హరిజనోద్ధరణ అనే ఆశయాలకొరకు జీవితాంతం కృషిచేసిన మహనీయుడు అని మరియు దేశ స్వాతంత్ర ఉద్యమంలో పలు సత్యాగ్రహాల్లో పాల్గొనడం వల్ల మూడు సార్లు జైలు శిక్ష అనుభవించినటువంటి స్వాతంత్ర సమరయోధుడు అని,మద్రాసు రాజధానిగా వుండే ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర సాధన కొరకు మద్రాసులో 1952 అక్టోబర్ 19న బులుసు సాంబమూర్తి ఇంట్లో నిరాహారదీక్ష ప్రారంభించి,రోజు రోజుకు ఆరోగ్యం క్షీణిస్తూ ఉన్నా సరే పట్టుదలతో ఆమరణ నిరాహార దీక్ష చేసి చివరకు 58 లో రోజు డిసెంబర్ 15 1952 తుది శ్వాస విడిచి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ కు తన జీవితాన్ని ఫణం గా పెట్టి ఆశువులు బాసిన ఆ మహనీయుడు త్యాగ ఫలితం వలన 1953 అక్టోబర్ 1వ తేదీన కర్నూలు రాజధానిగా ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటైనది అని తెలియజేశారు. ఇటువంటి మహనీయుడి జయంతి మరియు వర్ధంతిని రెండు తెలుగు రాష్ట్రాలు అధికారికంగా నిర్వహించాలని జిల్లా ఆర్యవైశ్య సంఘం తరపున




విన్నపం చేశారు. ఈ కార్యక్రమంలో చారుగుళ్ల వెంకట నాగభూషణం, గుడుమాసు సత్యనారాయణ, ఉడత నగేష్ కుమార్, కొదుమూరు సాయి, కేతేపల్లి ప్రవీణ్, ఇల్లందుల వెంకటేశ్వర్లు, కొత్త రామకృష్ణ, కోటగిరి సత్యనారాయణ, నాళ్ళ సాయి చందు, చవ్వా జైశంకర్, చారగుండ్ల ముక్తేశ్వరరావు గ్రంధి వెంకట నాగేశ్వరరావు, పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# హమాలీల సమస్యలు పరిష్కరించాలి.. సిఐటీయు



**భద్రాచలం కెరటం న్యూస్**

జిసిసి హమాలీల సమ్మె శిబిరాన్ని రెండో రోజున ప్రారంభించిన సిఐటియు సీనియర్ నాయకులు ఎంబి నర్సారెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ అమాలి కార్మికులకు వేతన ఒప్పందం చేసుకొని గత సంవత్సరం నుండి ఇప్పటివరకు ఆ ఒప్పందాన్ని అమలు చేయక పోవటానికి నిరసిస్తూ కార్మికులు సమ్మె నిర్వహిస్తున్నారని ఇది చాలా అన్యాయం అని వారికి ఏదైతే అగ్రిమెంట్లో పొందుపరిచిన విషయాలు ఉన్నాయో వాటిని వెంటనే అమలు చేయాలని కార్మికులకు 10 లక్షల ఇన్సూరెన్స్ చేయాలని అర్హులైన కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేసినారు. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలన్నిటిని రద్దు చేస్తూ మూడు కోళ్లుగా మార్చిందని దానికి తోడు రాష్ట్ర ప్రభుత్వం అమాలీ కార్మికులను ఈ విధంగా వేధించటమే మానుకోవాలని హితో పలికారు. కావున ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని సమ్మెను విరమణ విరమింప చేయాలని కోరినారు. ఈ సమ్మెకు సిపిఎం పార్టీ పట్టణ నాయకులు బండారు శరత్ బాబు సిఐటియు నాయకులు ఎం నాగరాజు గ్రామపంచాయతీ నాయకులు కాపులు రవికుమార్ మద్దతు తెలియజేశారు సమ్మెలో పాల్గొన్న కార్మికులు సుబ్రహ్మణ్యం రంగా శ్రీను ప్రసాద్ శేషు లోకేష్ అరుణ్ కుమార్ వీర్రాజు రవి వినయ్ రాము సూరి వెంకటేశ్వర్లు మోహన్‌రావు ముక్తేశ్వరరావుపాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన పొదెం వీరయ్య



**భద్రాచలం కెరటం న్యూస్**

భద్రాచల శాసనసభ్యులు పొదెం వీరయ్య చేతుల మీదుగా స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో కళ్యాణి లక్ష్మి చెక్కులు పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా శాసనసభ్యులు వీరయ్య మాట్లాడుతూ ఎన్నో ప్రయాసలు ఇచ్చింది కూలీలు చేసుకొని సంపాదించిన డబ్బులతో, పప్పు చొప్పులు చేసీ ఆడపిల్లల పెళ్లిళ్లు చేసిన కుటుంబాలకు ఈ కళ్యాణ లక్ష్మి చెక్కులు లేట్ చేయకుండా వెంటనే బ్యాంకులలో జమ చేసుకొని తద్వారా వారి అవసరతలు తీర్చుకోవాలని ఆయన మాట్లాడారు ఈ కార్యక్రమంలో భద్రాచల తాసిల్దార్ శ్రీనివాస్ యాదవ్ మరియు వారి సిబ్బంది పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సరేళ్ళ నరేష్, టీపీసీసీ సభ్యులు బుడగం శ్రీనివాస్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు చించరేల రవికుమార్, ఎక్స్ గ్రంధాలయ చైర్మన్ భోగాల శ్రీనివాస్ రెడ్డి, సరేళ్ళ వెంకటేష్ రాసమల్ల రాము, రాగం సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## సిటీ స్టైల్ జిమ్ క్రీడాకారులను సన్మానించిన

# భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్య

**భద్రాచలం కెరటం న్యూస్**

ఈనెల11,12 తేదీలలో హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో జరిగిన రాష్ట్రస్థాయి పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ వారు నిర్వహించిన రాష్ట్రస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలలో భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ క్రీడాకారులు పథకాలు సాధించిన క్రమంలో పథకాలు సాధించిన విజేతలను భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్య స్థానిక శుభం ఫంక్షన్ హాల్ లో జరిగిన కార్యక్రమంలో ఘనంగా క్రీడాకారులను మరియు కోచ్ జివి రామ రెడ్డి ని సన్మానించారు పొదెం వీరయ్య మాట్లాడుతూ క్రీడల ద్వారా శరీర ఫిట్నెస్ మాత్రమే కాకుండా క్రీడలు మానసిక ఉల్లాసాన్ని ఇస్తాయని తెలిపారు ఈ స్పోర్ట్స్ లో బంగారు పథకాలు సాధించిన విజేతలకు రైల్వే టెలికాం పోస్టల్ తదితర సెంట్రల్ గవర్నమెంట్ సెక్టార్లలో ఉద్యోగాలు కూడా వస్తాయని తెలిపారు ఈ రాష్ట్రస్థాయి పోటీలలో గెలుపొంది జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులను మళ్లీ జాతీయస్థాయిలో గెలుపొంది ఈ భద్రాచలానికి క్రీడా పరంగా మంచి పేరును తీసుకురావాలని తెలిపారు జాతీయ స్థాయికి ఎంపికైన క్రీడాకారులను రాష్ట్రస్థాయి పవర్ లిఫ్టింగ్ ఉపాధ్యక్షుడు వి మల్లేష్, జిల్లా అధ్యక్షులు భోగాల శ్రీనివాస్ రెడ్డి, బాడీ బిల్డింగ్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు టి వసంతరావు, బాడీ బిల్డింగ్ కోశాధికారి భోగాల వీరారెడ్డి, మరియు పట్టణంలోని పలు క్రీడా సంఘాలు రాజకీయ నాయకులు పట్టణ ప్రముఖులు మరియు సిటీ స్టైల్ జిమ్ విద్యార్థులు అభినందించారు.

# వెంకట్ రెడ్డి ని పరామర్శించిన సీఎల్పీ నేత భట్టి



**మధిర, కెరటం న్యూస్**

మధిర నియోజకవర్గం ముదిగొండ మండలం కమలాపురంకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈల్వ వెంకట్ రెడ్డి ఆయన భార్య నాగమణిలు ప్రత్యర్థుల దాడిలో తీవ్ర గాయాల పాలై ఖమ్మం ప్రభుత్వాఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయాన్ని తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర శాసనసభ పక్ష నేత మధిర శాసన సభ్యులు మల్లు భట్టి విక్రమార్క గురువారం రాత్రి ఆసుపత్రికి వెళ్లి వెంకటరెడ్డి దంపతులను పరామర్శించారు. దాడికి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. సంఘటనపై సమగ్ర విచారణ జరిపించి దాడి చేసిన వారిపై చట్టపరంగా కఠినచర్యలు తీసుకోవాలని ముదిగొండ పోలీసులను భట్టివిక్రమార్క ఆదేశించారు.

### ఆసుపత్రి సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

# యువజన కాంగ్రెస్ రాస్తారోకో



**నేలకొండపల్లి, కెరటం న్యూస్**

నేలకొండపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలను తక్షణ పరిష్కరించాలని కాంగ్రెస్ పార్టీ యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ఆసుపత్రి సమస్యలు పరిష్కారం కోరుతూ యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఖమ్మం కోదాడ ప్రధాన రహదారిపై బైఠాయించి రాస్తారోకో ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసుపత్రిలో సామర్థ్యానికి తగినట్లుగా డాక్టర్లు, సిబ్బంది, సంబంధిత పరికరాలు, లేకపోవడంతో రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆరోగ్య సమస్య వస్తే కనీసం ఆసుపత్రికి సకాలంలో తీసుకొచ్చి వైద్య చికిత్సలకు సహాయపడుతున్న అంబులెన్స్ సైతం అందుబాటులో లేకపోవడంతో రోగులంతా అవస్థలు పడుతున్నారన్నారు. ఆసుపత్రిలో 8 మంది డాక్టర్లకు గాను కేవలం ఒకరు మాత్రమే ఉండడంతో ప్రజలకు సకాలంలో వైద్య సేవలు అందించలేకపోతున్నారన్నారు. ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలపై స్థానిక ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి తక్షణమే జోక్యం చేసుకొని పరిష్కారానికి కృషి చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. రాస్తారోకోతో ఖమ్మం కోదాడ వాహనాలు భారీగా నిలిచిపోవడంతో పోలీసులు జోక్యం చేసుకొని ఆందోళన విరమింపచేశారు. ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ సేవాదళ్ కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు, ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు బోయిన వేణు, నాయకులు మామిడి కృష్ణ, మేళ్లచెరువు నాగేశ్వరరావు, గండు జానయ్య సైదారెడ్డి, మాగం సైదులు, భూక్య రవి, చింతపల్లి మత్తయ్య, దేవరపల్లి భాస్కర్ రెడ్డి, భాజా శ్రీను, గడిపల్లి రామకృష్ణ, రాయపూడి శ్రీను, నాగరాజు, సుదర్శన్, నరేష్, బాలాజీ, వీరబాబు పాల్గొన్నారు.

# ఉమ్మడి ఖమ్మంజిల్లాలో పొంగులేటి పర్యటన



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఉమ్మడి ఖమ్మంజిల్లాలో గురువారం పర్యటించారు. పర్యటనలో భాగంగా అశ్వారావుపేట మండలంలోని వినాయకపురంలో జరిగిన విగ్రహా ఆవిష్కరణ వేడుకలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. విగ్రహా ఆవిష్కరణ అనంతరం జరిగిన కార్యక్రమాన్ని ఉ ద్దేశించి మాట్లాడారు. అంబేద్కర్ ఆశయసాధనకు ప్రతిఒక్కరూ కృషిచేయాల్సిన అవసరం ఉందన్నారు. దమ్మపేట మండలంలోని పెద్దగొల్లగూడెం, చిన్నగొల్లగూడెం, దమ్మపేట, మందాలపల్లి తదితర గ్రామాలను సందర్శించారు. ఆయా గ్రామాల్లో పలు కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు. ఆర్థికసాయాలను కూడా అందజేశారు. అదేవిధంగా ఖమ్మం, సత్తుపల్లి, వేంసూరు మండలాల్లోని పలుప్రాంతాల్లో జరిగిన వివాహావేడుకలకు హాజరైయ్యారు. పట్టు వస్త్రాలను కానుకగా సమర్పించారు.

# పకడ్బందీగా పక్కా ప్రణాళికలు సిద్ధం చేయాలి

## జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్

**ఖమ్మం కలెక్టరేట్, కెరటం న్యూస్**

జిల్లాలో జనవరి 18 నుండి చేపట్టనున్న రెండవ విడత కంటివెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు పకడ్బందీగా పక్కా ప్రణాళికలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎంపిడివో లు, వైద్యాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో 10 లక్షల మందికి పైగా కంటివేలుగు కార్యక్రమం ద్వారా కంటి పరీక్షలు నిర్వహించనున్నట్లు ఉచిత వైద్యం, అవసరమైన వారికి కళ్ళజోళ్ళు అందించడం జరుగుతుందన్నారు. ఇందుకై పటిష్ట కార్యాచరణ, సంబంధిత శాఖల మధ్య సమన్వయం ఉండాలన్నారు. మున్సిపాలిటీ, గ్రామ పంచాయతీల్లో, వార్డుల్లో ఏ రోజు ఎక్కడ కంటి వెలుగు కార్యక్రమం ఏర్పాట్లు పై ప్రణాళిక సిద్ధం చేయాలని, వాటిని ముందస్తుగా విస్తృత ప్రచారం కల్పించి, ఆయా ప్రాంతాల ప్రజలు వచ్చేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎంపిడివో లు, మునిసిపల్ కమిషనర్లు, ప్రజాప్రతినిధులతో సమావేశాలు నిర్వహించి కార్యాచరణ చేపట్టాలన్నారు. మునిసిపల్, గ్రామ పంచాయితీ ట్రాక్టర్ లు, వాహనాల్లో రికార్డేడ్ సమాచారం తో విస్తృత ప్రచారం చేయాలన్నారు. జిల్లా పరిషత్, మండల పరిషత్ సమావేశాల్లో కంటి వెలుగు కార్యక్రమ విజయవంతానికి చర్చ చేపట్టాలన్నారు. సోమవారం నుండి శుక్రవారం వరకు పని దినాల్లో కార్యక్రమ 2నిర్వహణ ఉంటుందని ఆయన అన్నారు. కంటి వెలుగు కార్యక్రమ నిర్వహణతో రోజువారి కార్యకలాపాలకు ఎలాంటి అంతరాయం కల గకుండా చూడాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలల్లో కంటి వెలుగు శిబిరాల



ఏర్పాట్లు చేయకూడదని ఆయన అన్నారు. శిబిరాల ఏర్పాటు స్థలం, వివరాలతో నివేదిక సమర్పించాలన్నారు. సబ్ సెంటర్ల మరమ్మత్తులకు నిధులు మంజూరయిన చోట పనులను వెంటనే ప్రారంభించి, త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఎంపిడివో లు పనుల పూర్తికి ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా వైద్య, ఆరోగ్య అధికారిణి డా. బి. మాలతి, కంటి వెలుగు నోడల్ అధికారి డా. రాంబాబు, ప్రాజెక్ట్ అధికారులు డా. సైదులు, డా. ప్రావీణ, డా. ప్రమీల, డా. సంధ్య, ఎంపీడీవోలు, వైద్యులు,పాల్గొన్నారు.

# గ్రీనరీ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

**ఖమ్మం కలెక్టరేట్, కెరటం న్యూస్**

సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గ్రీనరీ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. గురువారం కలెక్టర్, ఖమ్మం మునిసిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభితో కలిసి సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో గ్రీనరీ పనుల పురోగతిని క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. అగ్రిమెంటులో సూచించిన ప్రకారం గ్రీనరీ పనులు, మొక్కలు నాటడం చేయాలన్నారు. ప్లాన్ ప్రకారం ఏ ఏ మొక్కలు ఎక్కడ నాటాలో కలెక్టర్ పరిశీలించారు. గ్రీనరీకి సంబంధించి మొక్కలు చేరుకున్నట్లు ఆయన అన్నారు. నాటడం, సంరక్షణ చర్యలు చేపట్టడం చేయాలన్నారు. భవన నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించారు. లిఫ్టుల ఏర్పాటు పూర్తయినట్లు ఆయన అన్నారు. మిగులు పనులు వేగంగా పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

# విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసిన కలెక్టర్



**ఖమ్మం కలెక్టరేట్, కెరటం న్యూస్**

చైతన్య సారధి ట్రస్ట్ ద్వారా కొణిజెర్ల మండలం పెద్దగోపతి జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన కంప్యూటర్ ల్యాబ్ ను జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, హార్వెస్ట్ పబ్లిక్ స్కూల్ లో పదో తరగతి చదువుతున్న వాసిరెడ్డి ఉనికి తాను పొడుపుచేసుకున్న డబ్బుతో ప్రభుత్వ పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటుచేసి, ల్యాబ్ టీచర్ తో నిర్వహణ చేయించడం అభినందనీయమని అన్నారు. పోటీ ప్రపంచంలో కంప్యూటర్ అన్ని రంగాలను శాసిస్తున్నదని, కంప్యూటర్ పరిజ్ఞానంతోనే అభివృద్ధి శరవేగంగా జరుగుతుందని అన్నారు. కంప్యూటర్ తరగతి నిర్వహించాలని ఆయన అన్నారు. విద్యార్థులకు కంప్యూటర్ పరిజ్ఞానం గురించి ప్రశ్నలు వేసి, సమాధానం రాబట్టారు. బిల్ గేట్స్ చిన్నతనంలో తన పాఠశాలలో ఉన్న ఒకే ఒక్క కంప్యూటర్ ని సద్వినియోగం చేసుకొని, ప్రపంచంలో గొప్ప ప్రొగ్రామర్ గా, ధనవంతునిగా మారిన ఉదాహరణను విద్యార్థులకు ఉదహరించారు. ఇష్టంగా, పట్టుదలతో అభ్యాసన చేయాలని, అప్పుడే రాణించగలుగుతామని అన్నారు. ఈ సందర్భంగా కంప్యూటర్ ల్యాబ్ ప్రదాత ఉనికి, శిక్షణలో ఉన్నతంగా రాణించిన విద్యార్థికి ల్యాప్ టాప్ బహూకరించనున్నట్లు ప్రకటించారు. కలెక్టర్ తన పర్యటన సందర్భంగా విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. కలెక్టర్ పర్యటన సందర్భంగా జిల్లా ఇంచార్జ్ విద్యాధికారి ఎస్. సత్యనారాయణ, టీఎస్ఇడబ్ల్యుఐడిసి ఇఇ నాగశేషు, డిఇ వైకుంఠాచారి, మండల విద్యాధికారి శ్యామ్ సన్, ఎస్ఓ రామకృష్ణ, ఏఎంఓ రవి కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు, మండల తహసీల్దార్ సైదులు, సర్పంచ్ డానియల్, ఎంపిటిసి రమాదేవి, అధికారులు ఉన్నారు.



# వెంకట్ రెడ్డి ని పరామర్శించిన సీఎల్పీ నేత భట్టి



**మధిర, కెరటం న్యూస్**

మధిర నియోజకవర్గం ముదిగొండ మండలం కమలాపురంకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈల్వ వెంకట్ రెడ్డి ఆయన భార్య నాగమణిలు ప్రత్యర్థుల దాడిలో తీవ్ర గాయాల పాలై ఖమ్మం ప్రభుత్వా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయాన్ని తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర శాసనసభ పక్ష నేత మధిర శాసన సభ్యులు మల్లు భట్టి విక్రమార్క గురువారం రాత్రి ఆసుపత్రికి వెళ్లి వెంకటరెడ్డి దంపతులను పరామర్శించారు. దాడికి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. సంఘటనపై సమగ్ర విచారణ జరిపించి దాడి చేసిన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని ముదిగొండ పోలీసులను భట్టి విక్రమార్క ఆదేశించారు.